హాన్సిని
# టుడే
http://www.todaytelugudaily.in | తెలుగు దినపత్రిక

## ఉప్పల్ మినీ శిల్పారామం లో సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవం

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం వాగ్దేవి సంగీత విద్యాలయం గురువులు తాడేపల్లి సుబ్బలక్ష్మి ఆధ్వర్యం లో "సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవం " నిర్వహించారు. వీణ పై సుధాకర్, వేణువు పై దత్తాత్రేయులు, రామ్ మోహన్ , మృదంగం జయకుమార ఆచార్య కీబోర్డ్ కిరణ్ సహకరించారు. సంగీత కళాకారులూ సరితా పద్మ, హైమావతి, శృతి, జనార్ధన్, శ్రీకర్, మౌక్తిక, శ్రీనివాస్ అన్నపూర్ణ, దాక్షాయణి, శృతి, శ్రావ్య, లక్ష్మి, అన్నపూర్ణ, అభిలాష్ మొదలైన వారు త్యాగరాజ కీర్తనలుతులసి దళములతో, నగుమోము పంచరత్న కృతులు ఎందరో మహానుభావులు, జగదానంద కారక, సాధించెనే, దుడుకుగల , కనకన రుచిరా మొదలైన కృతులను ఆలపించారు.

హాన్సిని టుడే తెలుగు దినపత్రిక
ఈ-పేపర్ www.todaytelugudaily.in
ఈ-పేపర్ www.todaytelugudaily.in
విలేకరులు కావలెను
పాత్రికేయులుగా పనిచేయాలన్న ఉత్సాహం, మీప్రాంత స్థితిగతులపై అవగాహన, చక్కని తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న ఔత్సాహిక యువకులకు ఇదేమా ఆహ్వానం.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విలేకరిగా పనిచేసేందుకు డిగ్రీ చదివిన 30 ఏండ్లలోపు స్థానిక యువకులు కావాలి. ఆసక్తి ఉన్నవారు సంప్రదించగలరు.
సంప్రదించండి : 8688462524 | 9951034564

• తెలంగాణ | సంపుటి: 10 సంచిక: 55 | సోమవారం, 24 ఫిబ్రవరి,2025 | పేజీలు : 4 | వెల : 4

## పాక్ పై భారత్ చిరస్మరణీయ విజయం



- ఐసీసీ ఈవెంట్లలో పాక్ పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్
- ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో ఘనవిజయం
- 6 వికెట్ల తేడాతో పాక్ ను ఓడించిన టీమిండియా
- 111 బంతుల్లో 100 పరుగులు చేసిన కోహ్లీ
- రాణించిన శ్రేయాస్ అయ్యర్, శుభ్ మన్ గిల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23,() ఐసీసీ మేజర్ ఈవెంట్లలో పాకిస్థాన్ పై తన ఆధిపత్యాన్ని భారత్ మరోసారి ఘనంగా చాటుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-ఏలో నేడు జరిగిన లీగ్ మ్యాచ్ లో భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించిన వేళ... టీమిండియా 6 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది.దుబాయ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాక్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం, 242 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా సునాయాసంగా విజయాన్ని అందుకుంది. కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసింది. టీమిండియా ఇన్నింగ్స్ కు వెన్నెముకలా నిలిచిన కోహ్లీ 111 బంతుల్లో సరిగ్గా 100 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు ఉన్నాయి. విన్నింగ్ షాట్ ఫోర్ కొట్టిన కోహ్లీ అటు సెంచరీ పూర్తి చేసుకోవడమే కాకుండా, ఇటు జట్టుకు విజయాన్ని అందించాడు. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కాగా, పాకిస్థాన్ పై నాలుగోది. అంతకుముందు, కెప్టెన్ రోహిత్ శర్మ 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ తో 20 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 46, శ్రేయాస్ అయ్యర్ 56 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా 8 పరుగులకే వెనుదిరిగినా... అక్షర్ పటేల్ (3 నాటౌట్) తో కలిసి కోహ్లీ మిగతా పని పూర్తి చేశాడు.

## కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుంది



- మహా కుంభమేళాపై విపక్షాల విమర్శలు
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారన్న మోదీ
- బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారు
- ప్రజల మధ్య చీలికలు తీసుకురావడమే వారి పని
- ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23,( మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు. మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుంటారని అన్నారు.విదేశీ మద్దతు ఉన్న కొందరు నేతలు హిందూ మతాన్ని వెక్కిరిస్తుంటారని, తప్పుబడుతుంటారని... దేశాన్ని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తుంటారని మోదీ ధ్వజమెత్తారు. ప్రజల మధ్య చీలికలు తీసుకురావడమే వారి పని... మన దేశాన్ని కుంగదీసేందుకు అనేక విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయంటే... ఇలాంటి వారు అండగా ఉండడం వల్లే అంటూ మోదీ విమర్శించారు. మహా కుంభమేళా వంటి భారీ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేయడంలో ఆశ్చర్యమేమీ లేదని... ఐక్యతా చిహ్నంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మోదీ వివరించారు. మధ్యప్రదేశ్ లోని భాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## కర్ణాటకకు బస్సు సర్వీసులు నిలిపివేసిన మహారాష్ట్ర ప్రభుత్వం..



కర్ణాటక, ఫిబ్రవరి23,(నికర్ణాటకలో మహారాష్ట్ర బస్సుపై దాడి జరిగిన నేపథ్యంలో ఆ రాష్ట్రానికి బస్సు సర్వీసులను రద్దు చేస్తున్నట్టు మహారాష్ట్ర రవాణాశాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రకటించారు. బెంగళూరు నుంచి ముంబయి వెళ్తున్న బస్సుపై శుక్రవారం రాత్రి చిత్రదుర్గ ప్రాంతంలో కన్నడ అనుకూల మద్దతుదారులు దాడి చేశారు.అంతేకాదు, డ్రైవర్ భాస్కర్ జాధవ్ ముఖానికి నల్లరంగు పూయడంతోపాటు ఆయనపై దాడి చేసినట్టు మంత్రి తెలిపారు. ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయనంత వరకు ఆ రాష్ట్రానికి బస్సులు నడిపేది లేదని మంత్రి తేల్చి చెప్పారు.

## కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం



- రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందన్న కేటీఆర్
- సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినట్టుందని వ్యాఖ్యలు
- కేంద్రానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మౌనంగానే ఉంటోందని ఆగ్రహం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా నిలుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు.కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్ ల బదిలీ



- 8 మంది ఐపీఎస్ లను బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్

ఎనిమిది మంది ఐపీఎస్ లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గా జోయల్ డేవిస్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గా గజారావు భూపాల్, హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్ గా విశ్వప్రసాద్, సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్, సీఐడీ ఏడీసీగా రామ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్, హైదరాబాద్ ఎస్బీ డీసీపీగా చైతన్య కుమార్ లను నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపురం సంప్రోక్షణ

### -సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బంగారు విమాన గోపురం ప్రారంభం





**యాదగిరిగుట్ట : ఫిబ్రవరి 23 : (టుడే ప్రతినిధి) :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఆలయ విమాన గోపురం "మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం " పవిత్ర బంగారు గోపుర ప్రారంభోత్సవం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వేముల రేవంత్ రెడ్డి దంపతుల గారి చేతుల మీదుగా ఆదివారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనలు అనంతరంఉదయం 11:54 గంటలకు మూలా నక్షత్రం, వృషభ లగ్నం ముహూర్తమున, పుష్కర అంశంలో లక్ష్మీనరసింహ స్వామికి స్వర్ణ విమాన గోపురాన్ని అంకితం చేశారు. ఈ వేడుకలు శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా శ్రీ శ్రీ శ్రీవానమామలై మఠం 31వ మధురకవి రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, వేదపండితులు, పారాయణీకులు ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ నిర్వహించారు.

➤ మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్ అభయ హస్తం... మొండి హస్తంలా మారిం

- తెలంగాణ సర్కారుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు
- రోజుకో ప్రకటన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని వ్యాఖ్యలు
- 14 నెలలకే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారని వెల్లడి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ అభయ హస్తం... మొండి హస్తంలా మారిందని అన్నారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులు, టీచర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకో ప్రకటన తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. "రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించే పరిస్థితి కనిపించడంలేదు. కేవలం 14 నెలల పాలనలోనే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా అని తెలంగాణ ప్రజలంతా ఎదురుచూస్తున్నారు" అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.






## జగదీశ్వర్ గౌడ్ కు అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 23, టుడే ప్రతినిధి : నూతన గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ కి అభినందనలు తెలియజేసిన శేర్లింగంపల్లి కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్, 124 డివిజన్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీకిగాను జగదీశ్వర్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం చాలా సంతోషంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి జగదీష్ అన్న చేసే కృషికి ఎల్లప్పుడూ మా మహిళలు తోడుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, మధు, అనురాధ, గాయత్రి, మణమ్మ, లీల తదితరులు పాల్గొన్నారు.

## బోడ్రాయికి అభిషేకం



కోదాడ /నడిగూడెం: ఫిబ్రవరి 23(టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండలం, రత్నవరంలో మాఘమాసం కృష్ణ పక్షం మూలా నక్షత్రం ఆదివారం దశమి సందర్భంగా సరస్వతి అమ్మవారి నక్షత్రం అయినందున మన దేవాలయం తరపున బొడ్రాయి అభిషేకము చేయించటం జరిగినది. ఈ కార్యక్రమంలో, మహిళా భక్తులు, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ పసుపులేటి రమా వినయ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష



కోదాడ/నడిగూడెం, ఫిబ్రవరి23( టుడే ప్రతినిధి) 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి ఆదివారము స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 515 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 504 మంది హాజరైనట్లు 11 మంది విద్యార్థులు గైరహాజరైనట్లు చీఫ్ సూపరిండెండెంట్, ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరిగింది. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సరళ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపురం సంప్రోక్షణ





### మొదటి పేజీ తరువాయి

రోడ్డు మార్గం ద్వారా హైదరాబాదు నుంచి యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. అక్కడి నుంచి పంచకుండాత్మక యాగం యాగపలికి చేరుకొని మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఉత్తర రాజగోపురం నుంచి నేరుగా స్వర్ణ గోపురం పైకి చేరుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. మహా సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తల రాజగోపురం నుంచి ఆలయంలోకి చేరుకున్నారు. ఆయన వెంట సీఎస్ శాంతికుమారి, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కర్ రావు, బండ్రు శోభారాణి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి , ముఖ్యమంత్రి సలహాదారు, శ్రీమతి శాంతకుమారి , చీఫ్ సెక్రటరీ, తెలంగాణ



రాష్ట్రం, శ్రీ వేముల శ్రీనివాస్ , ఓ.ఎస్.డి. టు సి.ఎమ్.. శ్రీమతి శైలజా రామయ్యర్ , ఐ.ఎ.ఎస్.. ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు ఎమ్. హనుమంతరావు , ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , కార్యనిర్వహణాధికారి, ఎ. భాస్కర రావు , ఉప కార్య నిర్వహణాధికారి , సహాయ కార్యనిర్వహణాధి కారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సి

## వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో అరికెపూడి గాంధీ

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 23, టుడే ప్రతినిధి : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీ లో వాల్మీకి బోయ కిషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాని వరంగా ఇచ్చిన ఆదికవి శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరణ చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గొప్ప వ్యక్తి అని, సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అని, రామాయణాన్ని వ్రాశాడు అని, ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు. ఇతడే శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నాడు. ప్రచేతసుని పుత్రుడు కాబట్టి అతడు ప్రాచేతసుడు అని కూడా ప్రసిద్ధం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. వాల్మీక రామాయణంగా అందరికీ తెలిసిన వాల్మీకంలో 23వేల శ్లోకాలు 7 కాండాలుగా (ఉత్తరకాండ సహా)విభజించబడి ఉన్నాయి. రామాయణంలో 4 లక్షల ఎనభై వేల పదాలు ఉన్నాయి. ఇది మహాభారత కావ్యంలో దాదాపుగా పావు వంతు భాగం అని, రామాయణం భారతీయ వాఙ్మయంలో ఆదికావ్యంగాను, దానిని సంస్కృతంలో



రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధం అని, గొప్ప కవి అని , ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం అని గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేటర్ అడ్డాల స్వామి, వాల్మీకి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రేపల్లె కృష్ణ వాల్మీకి, తెలంగాణ స్టేట్ ప్రధాన కార్యదర్శి జ్యోతి, బోయ నగేష్, బోయ తిమ్మప్ప మరియు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తేజ విద్యాలయలో ఘనంగా వీడ్కోలు వేడుకలు





కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 23 (టుడే) : కోదాడ పట్టణ పరిధిలోని తేజ విద్యాలయలో శనివారం రాత్రి పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకకు ముఖ్య అతిథిగా తేజ సంస్థల డైరెక్టర్ తుమ్మా భాస్కర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని, తేజ విద్యా సంస్థల్లో చదవడం వలన సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు వారు కోరుకున్న రంగాల్లో విజయం సాధించాలని అన్నారు. 9వ తరగతి విద్యార్థులు ఇచ్చే వీడ్కోలు వేడుకను విభిన్నంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థుల పాఠశాల విద్య అనుభవాలు మరియు వారి జ్ఞాపకాలను కలగలిపిన "జ్ఞాపకాల హరివిల్లు" అనే పుస్తకంగా అచ్చు వేసి బహుమతిగా అందించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సోమిరెడ్డి, జానకిరాములు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు మంచినీటి సౌకర్యం



కోదాడ/నడిగూడెం, ఫిబ్రవరి23 (టుడే ప్రతినిధి) మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాస్తున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాణాల నాగరాజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. వచ్చిన తల్లిదండ్రులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా తాగడానికి మంచినీరు సౌకర్యం కూడా కల్పించడం జరిగింది. ఇలా ఏర్పాట్లు పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు,మాజీ సర్పంచ్ చిల్లం చర్ల సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గోపురం వద్ద ప్రత్యేక పూజలు...



భువనగిరి, ఫిబ్రవరి 23 (టుడే ప్రతినిధి.) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిస్వర్ణ గోపురం సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఎలగొండ కృష్ణ సిబ్బందితో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జానయ్య ఆశయాలు సాధించాలి







సూర్యాపేట ,ఫిబ్రవరి 23( టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా ,పెన్ పహాడ్ మండలం, చెట్ల ముకుందపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు అంజనపెల్లి జానయ్య సంతాప సభ ఆదివారం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, అంజయ్య మృతి పార్టీకి ,కుటుంబానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సంతాప సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు ,రైతు సంఘం జిల్లా నాయకులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు ,జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ , మిట్టగను పులముత్యాలు, ఒట్టేపుసైదులు, ప్రజా సంఘాల నాయకులు, శాఖ సభ్యులుతదితరులు పాల్గొన్నారు. అనంతరము అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# ఏకపక్ష నియామకం

రాజ్యాంగబద్ధ సంస్థల్లోకి తమకు తలలూపే మనుషులను జొప్పించి, వ్యవహారాలను తనకు అనుకూలంగా మార్చుకునే మంత్రాంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాలా ఏళ్లుగా నడుపుతోంది. తాజాగా వివాదాస్పదం అయిన కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం ఆ తంతుకు కొనసాగింపు. ఏకపక్ష నియామకానికి అవకాశం ఇచ్చే విధంగా చట్టంలోనే మార్పు తెచ్చిన బిజెపి, దాని మీద అత్యున్నత న్యాయస్థానంలో కేసు నడుస్తుండగానే ఆగమేఘాల మీద కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ని నియమించటం అప్రజాస్వామికం. కోర్టులో వ్యాజ్యం తేలేదాకా నియామకంపై వేచి చూద్దామని ప్రతిపక్ష నేత సూచించినా, దానిని పెడ చెవిని పెట్టటం కేంద్రం ఏకపక్ష ధోరణికి నిదర్శనం. ఇటీవల దేశంలో ఏ ఎన్నిక జరిగినా కేంద్ర ప్రభుత్వ తీరు మీదా, ఎన్నికల కమిషన్ వ్యవహార శైలి మీదా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ సాక్షాత్తూ ప్రధానమంత్రి మోడీ విద్వేష వ్యాఖ్యలు చేసినా ఏమాత్రం చలించని ఎన్నికల సంఘం–ప్రతిపక్ష నేత చిన్న ఉల్లంఘనకు పాల్పడ్డా తీవ్రంగా స్పందించింది. మతాల మధ్య చిచ్చు పెట్టేలా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రసంగాలపై సిపిఎం, ఇతర పార్టీలూ ససాక్ష్యంగా ఫిర్యాదు చేసినా, కట్టడికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో అసాధారణంగా పెద్ద సంఖ్యలో ఓటర్లు చేరటంపై అభ్యంతరాలు, అనుమానాలూ వ్యక్తం చేసినా ఎన్నికల సంఘం కిమ్మనలేదు. ఓడిన వారు చేసేవన్నీ ఆధారాలు లేని ఆరోపణలే అని కొట్టి పారేసింది తప్ప–అలాంటి అనుమానాలకు తావిచ్చిన పరిస్థితులపై కనీస పరిశీలన చేయలేదు. ఇలాంటి సంఘటనల వల్ల ఎన్నికల కమిషన్ నిబద్ధత, నిష్పాక్షికత పట్ల అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రత, పారదర్శకతలపై అనుమానాలూ, ఆరోపణలూ తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయటం ఆ సంస్థల బాధ్యత. నమ్మకం సడలిపోని విధంగా ప్రవర్తించటం కేంద్ర పాలకుల కనీస నైతికత. కానీ, మోడీ ప్రభుత్వం నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న తరహాలోనే వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాల మీద తిరిగి గద్దింపులకు దిగుతోంది. చట్టసభలకు సత్తువను, ప్రజాస్వామ్యానికి విలువనూ చేకూర్చే ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగే ఎన్నికల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అన్ని పార్టీలూ, అర్హత గల వ్యక్తులూ ఎన్నికల్లో పాల్గొనటానికి భయాలూ ప్రలోభాలూ లేని పరిస్థితుల్లో పౌరులు ఓటుహక్కు వినియోగించుకోవటానికి సమాన అవకాశాల్ని కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది. ఒక పార్టీకో, అధికారానికో తలూపే గంగిరెద్దు బాపతు అధికారులతో నిష్పాక్షిక నిర్వహణ సాధ్యం కాదు. ఏ అధికార బలానికీ భయపడని, తలొగ్గని నిబద్ధులే ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలి. రాజ్యాంగబద్ధంగా అలాంటి అధికారమూ, బాధ్యత ఎన్నికల సంఘానికి దఖలు పడినప్పటికీ–దాని నిష్పాక్షికతకు, స్వేచ్ఛకు దెబ్బ కొట్టేలా మోడీ సర్కారు చట్టం తీసుకొచ్చింది. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక సిఫార్సు కమిటీలో గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండేవారు. ఆ కూర్పులో సిజెఐ స్థానే కేంద్రమంత్రిని చేర్చుతూ, బిజెపి తెచ్చిన చట్టం వివాదాస్పదం అయింది. ముగ్గురిలో ఇద్దరు అధికార పక్షానికి చెందినవారే కాబట్టి–సహజంగానే కమిషనర్ల నియామకంలో వారి మాటే చెల్లుబాటు అవుతుంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై ఆ మర్నాడే విచారణ ఉన్నప్పటికీ, బిజెపి కనీస విలువ పాటించకుండా అత్యవసర నియామకానికి దిగింది. కమిటీలో సభ్యుడిగా ఉన్న రాహుల్ గాంధీ అభిప్రాయానికి విలువ ఇవ్వకుండా మోడీ, అమిత్‌షా జోడీ సిఫార్సు చేయటం, రాష్ట్రపతి ఆమోదించటం, జ్ఞానేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించటం వెంటవెంటనే జరిగిపోయాయి. ఈ హడావిడి తతంగంలో తమ మాట చెల్లుబాటు కావాలన్న కమలనాథుల స్వార్థం తప్ప మరొకటి కనపడదు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం వ్యవహరిస్తే వ్యవస్థలు భ్రష్టు పడతాయి. ఇప్పటికే ప్రమాదకరంగా ఆవరించి ఉన్న మోడీ సర్కారు నిరంకుశ, అప్రజాస్వామిక ధోరణులకు అడ్డుకట్ట వేయడం ప్రజల, ప్రజాస్వామిక వాదుల కర్తవ్యం.

# ఎవరికి లాభం?

మా ఇంటికొస్తే ఏం తెస్తావ్? మీ ఇంటికొస్తే ఏమిస్తావ్?' అన్న చందంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరించగా, మన ప్రధాని పొగడ్తలు, ఆలింగనాలు, షేక్ హ్యాండ్‌లతో ఉబ్బితబ్బిబ్బయి లొంగిపోయినట్లుంది. పరస్పర సుంకాల విషయంలో గాని, సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న భారతీయుల పట్ల అమానుషంగా వ్యవహరించే తీరులో గానీ, హెచ్1 బి వీసాల విషయంలో గానీ%%. ఎందులోనూ అమెరికాను మన దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పించలేకపోయారు. పనికిరాని చెత్త విమానాలుగా ట్రంప్ అనుంగు మిత్రుడు మస్క్ ఏడాది క్రితం అభివర్ణించిన ఎఫ్ 35 యుద్ధ విమానాలను, మరింత ఎక్కువగా డిఫెన్స్ పరికరాలను, చమురు, సహజ వాయువును కొనుగోలు చేస్తామని, అమెరికా వాణిజ్య లోటును తగ్గిస్తామని ఒప్పందం చేసుకుని వచ్చారు. 'మోడీ నాకంటే చాలా గట్టిగా, మెరుగ్గా బేరమాడగలరు. ఆయనతో పోటీ కూడా పడలేను' అంటూ ట్రంప్ ప్రస్తుతించారు. నిజంగా ఎవరు బాగా బేరమాడారు? మోడీ అమెరికా చేరడానికి ముందే అదానీకి శిక్ష పడకుండా అక్కడి చట్టాన్ని ట్రంప్ రద్దు చేసి, మోదం కలిగించారు. పరస్పర సుంకాలు (రెసిప్రోకల్ టారిఫ్స్) ఫైలుపై ట్రంప్ సంతకం చేశారు. భారత్‌సహా ఏ దేశానికీ ఈ విషయంలో మినహాయింపు ఉండదని ప్రకటించారు. ఆ విషయాన్ని మోడీ ముందే కుండబద్దలు గొట్టారు. ప్రపంచ వాణిజ్యంలో అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాల మధ్య పన్నుల్లో తేడాలు ఉంటాయి. అలా చేయకపోతే వర్ధమాన దేశాలు తీవ్రంగా నష్టపోతాయి. మోడీ అమెరికా పర్యటనకు ముందే హడావిడిగా హార్లే డేవిడ్‌సన్ బైకులు, టెస్లా కార్లపై సుంకాలను భారీగా తగ్గించినా%% అణు ప్రమాదాలు జరిగితే విదేశీ సంస్థలు కాకుండా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందంటూ పార్లమెంట్‌లో ప్రకటించి, సాగిలపడి అగ్రరాజ్యానికి సంతృప్తి కలిగించారు. ఆ విధంగా ట్రంప్ తన దేశ బహుళజాతి కంపెనీలకు, మోడీ తన అనుంగు మిత్రునికి ప్రయోజనాలు నెరవేర్చారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల






కోదాడ టౌన్, ఫిబ్రవరి 23 (టుడే ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోదాడ 17వ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, జ్యోతి దంపతుల ప్రథమ కుమారుడు అఖిల్, నిరుప దంపతులను ఆశీర్వదించారు. కాగా వారి వివాహం ఈనెల 20వ తారీకు రాత్రి 8 గంటలకు కోదాడ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. కౌన్సిలర్ హనుమంతరావు ఆహ్వానం మేరకు ఆదివారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి నివాసానికి విచ్చేసి నూతన దంపతులు అఖిల్ నిరుపలను అక్షింతలు వేసి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, బొల్లు రాంబాబు, మల్లికార్జున్, హరిప్రసాద్, దండా వెంకటయ్య, శ్రీనివాసరెడ్డి, భూపతి రెడ్డి, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం





కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 23 (టుడే) : కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి 22వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్త జన సమూహంలో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు పీటలపై కూర్చొని ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కాగా వార్షికోత్సవానికి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఎర్నేని బాబు, గౌరవ అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు కుర్రి గోపయ్య, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాసరావు, చిత్తలూరి శివయ్య, రావెల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, మల్లు నాగిరెడ్డి, వనపర్తి రామయ్య, మల్లు జగన్నాథరెడ్డి స్థానికులు భక్తులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దు



**- గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్**

**- కోదాడలో ఉచిత లివర్ క్యాంప్ ప్రారంభం**

కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 23 (టుడే) : కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల కేర్ డయాగ్నస్టిక్ అండ్ స్కాన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత లివర్ క్యాంపు కార్యక్రమంలో వారు పాల్గొని రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు. సూర్యాపేట జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఈ ఆర్ సి పి సౌకర్యంతో ఎస్వీఆర్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గత ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వైద్య రంగంలో సేవలందిస్తూ ఇప్పుడు గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చామని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు. ఉచితంగా ఓపి 5000 రూపాయల విలువ చేసే ఫైబ్రో స్కాన్, రక్త పరీక్షలు జరిపి రోగులకు సేవలు అందించినందుకు గాను డాక్టర్ మట్టా రాకేష్ కేర్ డయాగ్నస్టిక్ నిర్వాహకులను పలువురు అభినందించారు.



# బుల్డోజర్ పాలన...

ఉత్తరాదిన కొందరు నిందితుల ఇళ్లు, వ్యాపార సంస్థలను బుల్డోజర్లతో నేలమట్టం చేయడంలాంటి ఆటవిక చర్యలు పెరిగిపోయిన నేపథ్యంలో సుప్రీం కోర్టు తలంటిన తరువాత ఆయా రాష్ట్రాల్లోని పరివార్ పాలకులు వెనక్కు తగ్గారుకానీ ఇప్పుడు ఢిల్లీ పాదుషాలు పార్లమెంటులో బిల్లుల బుల్డోజింగ్‌కు తెగబడడం దారుణం. గురువారంనాడు పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ బిల్లు సవరణలు, జెపిసి నివేదిక విషయంలో అధికార పార్టీ వ్యవహరించిన తీరు పార్లమెంటరీ సాంప్రదాయాలను మంటగలపడమే! కేంద్ర సర్కారు రూపొందించిన వక్ఫ్ బిల్లు అత్యంత వివక్షాపూరితమైనది. దానిపై పార్లమెంటు లోపల, వెలుపల నిరసనలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఆ ధాటిని తట్టుకోలేని పరిస్థితుల్లో ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపారు. జెపిసి ఎలా వుండరాదో ఒక ఉదాహరణగా పేర్కొనదగిన రీతిలో ఆ చైర్మన్ దాన్ని నిర్వహించారు. సంబంధిత సంస్థలు, వ్యక్తులు తమ అభిప్రాయాలను జెపిసి కి వివరించే అవకాశం కల్పించలేదు సరికదా అందులో సభ్యులుగా వున్న ఎంపీలను కూడా మాట్లాడనివ్వని పరిస్థితి నెలకొంది.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

సూర్యాపేట, ఫిబ్రవరి 23(టుడే ప్రతినిధి) ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం టిపిటిఎఫ్ సంఘం కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న




సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5% పిఆర్ సి ఇస్తామంటె 30% సాధించడంలో తాను ప్రధాన పాత్ర పోషించానని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించినట్లు చెప్పారు. పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ రామ నరసయ్య టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు , పుప్పాల వీరన్న జిల్లా ప్రధాన కార్యదర్శి , సిహెచ్ భిక్షం రాష్ట్ర కౌన్సిలర్, కే శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు,ఎం పూర్ణచంద్రరావు , ఎన్ సోమయ్య, ఎస్ అనిల్ కుమార్, జే యాకయ్య, పి శ్రీనివాసరెడ్డి, జి వెంకటయ్య, బి ఆడం, ఎన్ నాగేశ్వరరావు, బి రమేష్, సిహెచ్ రమేష్, కే పాండురంగ చారి, కే జ్యోతి, సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, ఏ జనార్దన్ రావు, సాంబయ్య, ఆర్ సీనయ్య, ఆర్ శీను, ఏ సీనయ్య, కరుణాకర్ రెడ్డి, దయాకర్ ,రాంజీ , ఆనంద్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

